'గొల్లగట్టు'లో భక్తుల సందడి



జాతర సందర్భంగా పెద్దగట్టు వద్ద భక్తుల రద్దీ



మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు



స్వామి దర్శనానికి బారులుదీరిన భక్తజనం



ఆలయం వద్ద శ్రీకృష్ణ యాదవ్ ట్రస్టు కమిటీ చైర్మన్, తదితరులు



సెల్ఫీ తీసుకుంటున్న యువతులు



బోనంతో వెళ్తున్న మహిళ

బోటు షికారు..!

భానుపురి : పెద్దగట్టు జాతరలో చిన్నారుల సందడి అంతా ఇంతా కాదు. ఎగ్జిబిషన్‌లో ప్రత్యేకంగా బోటు షికారుకు నీటితొట్టిని ఏర్పాటు చేశారు. ఈ నీటితొట్టిలో ఉన్న బోటును ఎక్కేందుకు చిన్నారులు ఆసక్తి చూపుతున్నారు.



బోటులో తిరుగుతున్న చిన్నారులు

టాటూ... యమ క్రేజీ..

భానుపురి : అమ్మానాన్నలతో పాటు కుటుంబ సభ్యులపై ఉన్న ప్రేమను వ్యక్త పరిచేందుకు కొందరు చేతిపై పచ్చబొట్టులు వేయించుకుంటారు. జాతర ప్రాంగణంలో ఈ పచ్చబొట్టు వేసే వ్యక్తులు ఉండటంతో కొంత మంది భక్తులు తమకు నచ్చిన పేర్లను మణికట్టుపై పచ్చబొట్టు వేయించుకుంటున్నారు.



పచ్చబొట్టు వేయించుకుంటున్న మహిళ

రోబో జాతకం



జాతకం వింటున్న కుటుంబ సభ్యులు

సూర్యాపేట : జాతర ప్రాంగణంలో జాతకాలు చెప్పే రోబో మిషన్లు ఆకట్టుకున్నాయి. అయ్యగారికి ఉద్యోగం వస్తది.. అమ్మగారు మంచి చదువు చదువుతది అంటూ చెప్పే జాతకాన్ని వినేందుకు భక్తులు ముందుకు వచ్చారు. ఈ రోబో మిషన్ చెప్పే జాతకాలను విని సరదాగా నవ్వుకున్నారు.

రూ.20కి ఐదు రింగులు.. కాస్కో..!



రింగులు వేస్తున్న యువకులు

సూర్యాపేట : రింగులు వేసి బహుమతిలు పొందడం జాతరలో ఆకట్టుకుంది. రూ.20కి ఐదు రింగులు ఇచ్చి బల్లపై ఉన్న రూ 100 వరకు గెలుచుకునే అవకాశం ఉందని చెప్పడంతో యువత రింగులు వేసేందుకు పోటీ పడ్డారు.

ఏరులై పారిన మద్యం..

సూర్యాపేట క్రైం : పెద్దగట్టు జాతరలో మద్యం ఏరులై పారింది. దురాజ్‌పల్లి, రాంకోటి తండా, మున్యానాయక్ తండా, ఖాసీంపేట, వల్లభాపురం గ్రామాల్లో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. 3రెట్లు అధిక ధరలకు విక్రయించినట్లు తెలుస్తోంది.

ఫొటో స్పాట్.. కోనేరు



కోనేరు వద్ద ఫొటోలు దిగుతున్న భక్తులు

భానుపురి : పెద్దగట్టుకు ఉత్తర భాగంలో ఉన్న కోనేరులో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివుని విగ్రహం ఆకట్టుకునేలా ఉంటుంది. దీంతో జాతరకు వచ్చిన భక్తులు ఈ విగ్రహం కనిపించేలా కోనేరు వద్ద ఫొటోలు దిగుతున్నారు. కొంతమంది ఫొటోగ్రాఫర్లు భక్తులకు ఫొటోలు తీసిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. చిన్నసైజ్ ఫొటోకు రూ.80, పెద్ద సైజ్ ఫొటోకు రూ.100 చొప్పున వసూలు చేస్తున్నారు.

తాయత్తు మహిమ.. ఎగబడ్డ జనం



భక్తులకు తాయత్తు గురించి వివరిస్తున్న ఫకీరు

సూర్యాపేట : నమ్మితే అన్ని రోగాలు దరిద్రాలు దరిచేరకుండా తాయత్తు ఇస్తానంటూ ఫకీరు చేసిన విన్యాసాలు ఆకట్టుకున్నాయి. మట్టిని తాయత్తుగా చేస్తూ.. తాయత్తు మహిమ చూపడంతో జనం ఎగబడ్డారు. ఇతని వద్ద తాయత్తుల కొనేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో రావడంతో ఆ ప్రాంతమంతా తాయత్తు గురించే చర్చించుకున్నారు.

క్లుప్తంగా

మహావీర్ ఫుడ్ కోర్టు ప్రారంభం



సూర్యాపేట : మహావీర్ ఫుడ్‌కోర్టును ప్రారంభిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట : పట్టణంలోని విద్యానగర్ 44వ వార్డులో ఏర్పాటు చేసిన మహావీర్ ఫుడ్ కోర్టును రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కస్టమర్లకు అన్నిరకాల ఆహార పదార్థాలు ఒకేచోట లభించేలా ఫుడ్ కోర్ట్ ఏర్పాటు చేయడం హర్షణీయమని తెలిపారు. వ్యాపారపరంగా ఇదొక వినూత్న ప్రయోగమని, నాణ్యత, నమ్మకంతో వ్యాపారం చేస్తే అద్భుతమైన విజయం సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ వట్టె జానయ్యయాదవ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జిల్లా బీఆర్ఎస్ నాయకుడు గండూరి కృపాకర్, 44వ వార్డు కౌన్సిలర్ కక్కిరేణి శ్రీనివాస్, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావని, పద్మశాలీ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పం శ్రీనివాసరావు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి పిశిక వీరయ్య, ఆర్యవైశ్య సంఘం నాయకులు బండారు రాజా, వాసవీ క్లబ్ రీజనల్ చైర్మన్ కలకోట లక్ష్మయ్య పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

భానుపురి : దురాజ్‌పల్లి లింగమంతులస్వామి గుట్ట పరిసర ప్రాంతాల్లో పారిశుద్ధ్య నిర్వహణ, మరుగుదొడ్లు, తాగునీటి వసతి ఏర్పాట్లను సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ పి.రామానుజులరెడ్డి, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ మంగళవారం పరిశీలించారు. ఆలయ పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లించి మెట్లను శుభ్రం చేయించారు.

నిధుల కేటాయింపుపై హర్షం

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో దళితబంధు పథకానికి నిధులు కేటాయించడం హర్షణీయమని బీఆర్ఎస్ మండల నాయకుడు, మాజీ సర్పంచ్ ఆకారపు సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. సీఎం కేసీఆర్ దళితుల అభివృద్ధి కోసం 2023–24 బడ్జెట్‌లో దళితబంధు పథకానికి రూ.17,740కోట్లు కేటాయించారని అన్నారు.

పుస్తకాల బహూకరణ

అర్వపల్లి : గ్రంథాలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని జాజిరెడ్డిగూడెం గ్రంథాలయ గ్రంథపాలకుడు దార శ్రీనివాస్ కోరారు. మంగళవారం గ్రామంలోని గ్రంథాలయానికి ప్రభుత్వ ఉపాధ్యాయుడు నర్సింగ దుర్గయ్య తన తల్లిదండ్రులు నర్సింగ అనసూర్య–సోమయ్యల జ్ఞాపకార్థం రూ. 10వేల విలువ చేసే పుస్తకాలను బహూకరించారు. ఈ సందర్భంగా దాతను లైబ్రేరియన్ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సోమయ్య, వెంకటేష్, వెంకన్న, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయానికి మైక్ సెట్ బహూకరణ

ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలోని శివాలయంలో భక్తుల సౌకర్యార్థం గ్రామానికి చెందిన గుర్రం విద్యాసాగర్‌రెడ్డి, కొణతం మల్లారెడ్డిలు మైక్ సెట్, సౌండ్ బాక్స్‌లను మంగళవారం బహూకరించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ తంగెళ్ల వీరారెడ్డి వీటిని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకుడు మర్ల చంద్రారెడ్డి, వివిధపార్టీల నాయకులు వీరారెడ్డి, దేగల వెంకటకృష్ణ, కొణతం ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, గొట్టిముక్కుల రంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, పుల్లారెడ్డి, కృష్ణమూర్తి, శ్రీశైలంయాదవ్, పర్వతాలు, శ్రీను పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీనర్సింహుడి గరుడోత్సవం

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్ధరాత్రి స్వామి గరుడోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు గరుడపక్షిపై కొలువు దీరిన నర్సింహస్వామి, అమ్మవార్లు శ్రీదేవి, భూదేవిలను గరుడ వాహనంపై ఉంచి ఆలయ మాడ వీధుల్లో ఊరేగింగారు. అనంతరం పుర వీధులల్లో తిప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఆలయ చైర్మన్ చిల్లంచర్ల విద్యాసాగర్, బైరబోయిన రామలింగయ్య, కనుకు శ్రీనివాస్, ఉపసర్పంచ్ ప్రభాకర్, కడారి నరేష్, పులిచర్ల ప్రభు, ఈఓ వై. శ్రీనివాస్‌రెడ్డి, జూనియర్ అసిస్టెంట్ పి. శ్రీనివాస్‌రెడ్డి, అర్చకులు విఖనసచార్యులు, రాంబాబుఅయ్యంగార్, ఆనంద్ దీక్షితులు, పవన్‌కుమార్, భక్తులు పాల్గొన్నారు.



గరుడవాహనంపై స్వామిని ఊరేగిస్తున్న భక్తులు

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



తిరుమలగిరిలో కంటి వైద్యశిబిరం పరిశీలిస్తున్న జిల్లా ప్రోగ్రాం అధికారి వెంకటరమణ



అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో కంటి వెలుగు శిబిరాన్ని పరిశీలిస్తున్న ఎంపీఓ సందీప్‌కుమార్



నూతనకల్ : ఎర్రపహాడ్‌లో కంటి పరీక్షలు నిర్వహించుకుంటున్న ప్రజాప్రతినిధులు

నూతనకల్ : కంటి సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. కంటి సమస్యలతో బాధపడుతున్న ప్రతి ఒక్కరికీ వైద్య సౌకర్యాన్ని కల్పించి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే కంటి వెలుగు లక్ష్యమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుర్రం సత్యనారాయణగౌడ్, ఎంపీటీసీ గాడ్డుల రజితలింగరాజు, ఎంపీడీఓ ఇందిర, మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి, లింగాల రాములు, లింగాల రామచంద్రు, గాడ్డుల అవిలయ్య, పసుల రవి పాల్గొన్నారు.

కంటి పరీక్షలు చేయించుకోవాలి

తిరుమలగిరి : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని కంటి వెలుగు ప్రోగ్రాం జిల్లా అధికారి డాక్టర్ వెంకటరమణ కోరారు. మంగళవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో కంటి వెలుగు వైద్యశిబిరాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మల్లెల వందన, సీహెచ్ఓ బిచ్చునాయక్, డాక్టర్ వాసవి, స్వరూపాకుమారి, సంధ్యారాణి, సృజన, ధనమ్మ, విజయ్, ఆశ కార్యకర్తలు మాధవి తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరం పరిశీలన

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెంలో జరుగుతున్న కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీఓ సందీప్‌కుమార్ పరిశీలించారు. 18ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరూ ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంటి వెలుగు వైద్యాధికారి డాక్టర్ చినపాక మణిరత్నం, సీహెచ్ఓ ఎల్.చరణ్, ఆప్తమాలజిస్ట్ ఎ. వేణు, ఏఎన్ఎంలు సైదమ్మ, శకుంతల, ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలి

నాగారం : అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని ఎంపీపీ కూరం మణివెంకన్న అన్నారు. మంగళవారం డి.కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్య శిబిరాన్ని పరిశీలించి మాట్లాడారు. ప్రజలు తమకు కేటాయించిన తేదీన వచ్చి కంటిపరీక్ష చేయించుకోవాలని సూచించారు. అనంతరం 173 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 80 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, డాక్టర్ హర్షవర్ధన్, ఆప్తోమెటిస్ట్ డాక్టర్ కె.ఉమ, కార్యదర్శి అరుణ్, వైద్యసిబ్బంది, ఆశలు తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనే ప్రభుత్వ లక్ష్యం



పనులను ప్రారంభిస్తున్న ఎంపీపీ, జెడ్పీటీసీ

నూతనకల్ : గ్రామాల్లో మౌలిక వసతులను కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చిల్పకుంట్లలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి నిధుల ద్వారా రూ. 5లక్షల వ్యయంతో చేపట్టిన సీసీ రోడ్ల పనులను వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కొంపెల్లి రాంరెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బిక్కి బుచ్చయ్యగౌడ్, లింగమల్లయ్యగౌడ్, బాణాల సత్యనారాయణరెడ్డి, పులుసు వెంకన్న, బత్తుల విజయ్‌కుమార్, పన్నాల సైదిరెడ్డి, ఎండీ. పజురుల్లా, బత్తుల నాగమల్లు, సురేష్, రామసాని మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మతాలకు అతీతంగా..

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి ఆలయాన్ని బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఓ ముస్లిం మహిళ మతాలకు అతీతంగా దర్శించుకుంది. మంగళవారం నాగారం మండలం దేవరనేని కొత్తపల్లి గ్రామానికి చెందిన రజియ తన మనుమరాలుతో ఆలయానికి వెళ్లి ధ్వజ స్తంభం వద్ద కొబ్బరికాయ కొట్టారు. అనంతరం దేవాలయం లోపలికి వెళ్లి స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకుడు రజియాకు షటారు పెట్టి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. అన్ని మతాలు, దేవుళ్ల ఒక్కటేనని, ప్రతి ఏటా జాతరకు ఆలయానికి వచ్చి స్వామిని దర్శించుకుంటున్నట్లు పేర్కొంది.



కొబ్బరికాయ కొడుతున్న ముస్లిం మహిళ

ప్రజారోగ్యమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

● మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి



పెన్‌పహాడ్ : కంటి వెలుగు శిబిరంలో మహిళకు కంటి అద్దాలు అందజేస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి



పెన్‌పహాడ్ : చీదెళ్లలో అమ్మవారికి పట్టువస్త్రాలు తీసుకెళ్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

పెన్‌పహాడ్ : ప్రజాఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మాచారం గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని పరిశీలించి మాట్లాడారు. ఈ పథకం ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అద్దాలు అందించడంతో పాటు శస్త్రచికిత్సలు కూడా చేపట్టనున్నట్లు తెలిపారు.

మంత్రికి రైతుల వినతి..

మత్స్యకారులు రాయి చెరువు తూము తీయడం వల్ల నీరు వృథాగా పోతుందని మాచారం గ్రామ రైతులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి అనుమతి లేకుండా చెరువు నీటిని తీసినట్లయితే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, సర్పంచ్ బొల్లక సైదమ్మబొబ్బయ్య, ఎంపీటీసీ నాగునాయక్, మామిడి అంజయ్య, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, అనిరెడ్డి వెంకట్‌రెడ్డి, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, పేరం మధు, వైద్యాధికారి స్రవంతి, కంటి వెలుగు వైద్యాధికారి స్వాతి, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జాతరలు తెలంగాణ సంస్కృతికి నిదర్శనం

తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు జాతరలు నిదర్శనమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన చీదెళ్ల గ్రామంలోని శ్రీలక్ష్మీతిరుపతమ్మగోపయ్య స్వాముల జాతరకు హాజరై అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. జాతరలు ప్రజలను ఐక్యంగా ఉంచడానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. తిరుపతమ్మ తల్లి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని, పాడిపంటలు, ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుకున్నట్లు మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమ్మాది భిక్షం, దేవాలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాం రెడ్డి, గుర్రం అమృతారెడ్డి, సూర్యాపేట జెడ్పీటీసీ జీడి భిక్షం, మామిడి అంజయ్య, అనంతుల శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ బిజిగ గోపి, దేశగాని రాజీవ్ గాంధీ, అవుల అంజయ్య, చెన్ను శ్రీనివాస్‌రెడ్డి, కొండమీది గోవిందరావు, రాయిరాల శోభారాణి, వెంకట్రావు, చింత రాంబాబు, మరిపెల్లి సంతోష్, జాల సైదులు, చేర్యాల శంకర్, కొండమీది వెంకన్న, మురళీ, వెంకటేష్, నలబోలు లింగారెడ్డి, వెన్న గోపిరెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఫొటో, వీడియోగ్రాఫర్స్ డైరీ ఆవిష్కరణ



భానుపురి : డైరీని ఆవిష్కరిస్తున్న మంత్రి

భానుపురి : పట్టణంలోని ఆర్ఆర్ఆర్ ఫంక్షన్ హాల్‌లో సూర్యాపేట ఫొటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన 2023 నూతన డైరీని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి మంగళవారం ఆవిష్కరించారు. అనంతరం ఫొటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షుడిగా పుట్ట కిశోర్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కూకుట్ల లాలయ్య, రాష్ట్ర అధ్యక్షుడు ఎస్‌కే. హుస్సేన్, వ్యవస్థాపక అధ్యక్షుడు వెంకటరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావర్తి శ్రీనివాస్‌గౌడ్, ఫొటోటెక్ అభిమన్యు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు శ్రీమన్నారాయణ, యాదాద్రి జిల్లా అధ్యక్షుడు మాధవరెడ్డి, రాష్ట్ర నాయకుడు గునగంటి సురేష్‌గౌడ్, జిల్లా కార్యవర్గం లాలు, నగేష్, రవి, నందిపాటి సైదులు, శరత్ సక్సేన, భిక్షం రూథర్, ప్రభు, బాలు తదితరులు పాల్గొన్నారు.

అంకెల గారడీగా రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్



దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

దురాజ్‌పల్లి : రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన సుమారు మూడు లక్షల కోట్ల బడ్జెట్ కేవలం అంకెల గారడీగా ఉందని, దీనిని ప్రజలందరూ వ్యతిరేకించాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కన్వీనర్ కొత్తపల్లి శివ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలో అంబేడ్కర్ విగ్రహం దగ్గర రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేసి మాట్లాడారు. ప్రాధాన్యత రంగాలను విస్మరించి నామమాత్రపు కేటాయింపులతో జబ్బలు చరుచుకున్నట్లు రాష్ట్ర బడ్జెట్ ఉందని ఆరోపించారు. రాష్ట్ర రైతాంగానికి, రుణమాఫీకి తగిన కేటాయింపులు లేవన్నారు. తెలంగాణ సాధనలో ఆత్మ బలిదానాలు చేసుకున్న యువత ఆకాంక్షను ఈ ప్రభుత్వం అప్రజాస్వామికంగా తొక్కిపెట్టిందన్నారు. ఎస్సీ, ఎస్టీ, సబ్ ప్లాన్ నిధులు దారి మళ్లించి, వేరే వాటికి ఖర్చు చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. ప్రజా వ్యతిరేకమైన ఈ బడ్జెట్‌ను ప్రజలు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు సింహాద్రి, పీఓడబ్ల్యూ జిల్లా అధ్యక్షుడు చంద్రకళ, జీవన్, జయమ్మ, రేణుక, రాము, పద్మ, శైలజ తదితరులు పాల్గొన్నారు.

చిరుధాన్యాలపై అవగాహన ఉండాలి



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ వెంకటేషులు



నృత్యం చేస్తున్న విద్యార్థినులు

సూర్యాపేటటౌన్ : యువత చిరుధాన్యాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని ఎస్వీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.వెంకటేషులు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ, నెహ్రూయువకేంద్రం నల్లగొండ, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో జీ20, మిషన్ లైఫ్, ఇంటర్నేషనల్ ఇయర్ ఆఫ్ మిల్లెట్స్ 2023పై యువతకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. యువత ఇలాంటి అవగాహన సదస్సులను ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో ఆర్డినేటర్ లక్ష్మయ్య, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మద్దులేటి పసుపుల, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపల్ పుణ్య శైలజ, పర్యావరణ పరిరక్షణ కార్యకర్త సురేష్ గుప్త, నెహ్రూ యువ కేంద్రం అధికారి ప్రవీణ్‌సింగ్, ప్రిన్సిపల్ సునీల, కిషన్, నర్సింహ, నరేందర్, మధు, కొండా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

9న ప్రజాసంఘాల మహాధర్నా

దురాజ్‌పల్లి : ఇళ్లు లేని నిరుపేద అసంఘటిత రంగ కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న హైదరాబాద్‌లో ఇందిరాపార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన పట్టణంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా కన్వీనర్ యాకలక్ష్మి, సీఐటీయూ నాయకులు రాంబాబు, ఎం.శేఖర్, రణపంగి కృష్ణ, యాతాకుల వెంకన్న, సాయికుమార్, కొండేటి ఉపేందర్, సోమన్న పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కిశోర్‌కుమార్

తిరుమలగిరి : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బీఆర్ఎస్‌లో చేరుతున్నారని ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ అన్నారు. తిరుమలగిరి మండలం తొండ గ్రామానికి చెందిన 250 మంది మంగళవారం ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, నాయకులు దూపటి రవీందర్, వాసిరెడ్డి గోపాల్‌రెడ్డి, గొలుసుల మల్లయ్య, లింగన్న, సందీప్ నేత తదితరులు పాల్గొన్నారు.

టేకుమట్లలో గంగదేవమ్మ జాతర

సూర్యాపేట రూరల్ : టేకుమట్ల వద్ద మూసీ నదిలో ఉన్న గంగదేవమ్మ ఆలయం జాతర మంగళవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులు గంగదేవమ్మ అమ్మవారికి పూజలు చేశారు. అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.



అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు